శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ప్రజలకు మంచిగా సేవ చేయండి : ఎమ్మెల్యే ఇంటూరి



**వలేటివారిపాలెం జూన్ 8, ప్రభాతవార్త** ప్రభుత్వ ఉద్యోగులంతా వృత్తిరీత్యా మంచిగా పనిచేసి ప్రజామన్ననలు పొందాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం వివిధ ప్రభుత్వశాఖలకు చెందిన పలువురు ఉద్యోగులు ఆయనను కలిసి అభినందిస్తున్న పరంపర గత రెండు రోజులుగా కొనసాగుతుంది. ఇందులో బాగంగానే శనివారం వెటర్నరీ శాఖకు చెందిన పోకూరు డాక్టర్ పి. వంశీ, లైవ్‌స్టాక్ అసిస్టెంటు అనుపమ, సచివాలయ వెటర్నరీ సహాయకులు ఏ. రమేష్, కిరణ్, తిరుణ్, అశోక్, దినేష్, మౌనిక, మహిత, ఉపాధ్యాయ సంఘనేత ఎం. హనుమంతరావుతోపాటు పలువురు ఉపాధ్యాయులు, రెవిన్యూ ఉద్యోగులు ఎమ్మెల్యేని కలిసి శుభా కాంక్షలు తెలిపారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ చిత్తశుద్ది అంకితబావంతో పనిచేయాలని సూచించారు.

## నీట్‌లో ర్యాంకు సాధించిన మనస్వీత




**బుచ్చి జూన్ 8 ప్రభాతవార్త** నీట్‌లో 720 మార్కులకుగాను 700 మార్కులు సాధించి అక్కలరెడ్డి మనస్వీతఆల్ ఇండియా పరిధిలో 1689 వ ర్యాంకు కైవసం చేసుకుంది. అనంతసాగరం మండలం అగ్రహారానికి చెందిన మనస్వీత అగ్రహారానికి చెందిన అక్కలరెడ్డి బాస్కర్‌రెడ్డి, ఉషా దంపతుల రెండో వకుమార్తె. బాస్కర్‌రెడ్డి రైతు కాగా బిడ్డల్ని చిన్నతనం నుండే బాగా చదివించారు. ఈ సందర్భంగా మనస్వీత మాట్లాడుతు కష్టపడి ఎంబిబిఎస్ చదివి తరువాత ఎంఎస్ పూర్తి చేసి నావంతు గా పేద ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. తన తల్లి దండ్రుల ఆశయాలకు అనుగుణంగా, గురువుల ఆశీస్సు లతో ముందుకు వెళతానని చెప్పారు. ఈ సందర్బంగా మనస్వీతాను శ్రీచైతన్య నుయాజమాన్యం, ఉపా ధ్యాయులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు అభినందనలతో ముంచెత్తారు.

## ప్రభుత్వ వ్యతిరేఖ ఓటు చీలకుండా పవన్ అడ్డుకున్నారు



నెల్లూరు, జూన్8 ప్రభాతవార్త-విద్య 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి సునామీ సృష్టించటంలో తమ పార్టీ అధినేత కొణిదల పవన్‌కళ్యాణ్ కీలక పాత్ర వహించారని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషిచేసిన ఉప్పుటూరు గ్రామం జనసైనుకులు శనివారం నగరంలోని స్థానిక జనసేన కార్యాలయంలో గునుకులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో అనేకమార్లు చెప్పినట్లు తమ అధినేత ప్రభుత్వ వ్యతిరేఖ ఓటును చీలకుండా అడ్డుకోవటంలో పూర్తిగా విజయం సాధించారన్నారు. అలాగే కూటమిలోకి బిజేపీని ఆహ్వానించటంలోనూ తమ అధినేత తీవ్రంగా శ్రమించారన్నారు. కూటమి విజయంలో తమ అధినేత శ్రమ మరువలేనిదని కొనియాడారు. నెల్లూరు జిల్లాల్లో నగరంతోపాటూ రూరల్ నియోగజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు విజయం సాధించేందుకు జన సైనికులు తీవ్రంగా శ్రమించారని గుర్తుచేశారు. ప్రజా కూటమి తరపున రూరల్ అభ్యర్థి శ్రీదర్‌రెడ్డి విజయం సాధించటం సంతోషంగా ఉందన్నారు. విజయానంతరం నిర్వహించిన సమావేశంలో కోటంరెడ్డి మాట్లాడుతు ఒకో జన సైనికుడు 10మంది కార్యకర్తలతో సమానమని ప్రస్తావించడం జనసేనపై ఆయనకు ఉన్న వాత్సల్యాన్నికి నిదర్శనమన్నారు. రూరల పరిధిలోని ఉప్పుటూరు గ్రామ అభివృద్ధికి ఏమేమి కావాలన్నా తాముహ్యాట్రిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డిని అడిగి చేయించుకుంటామన్నారు. ముచ్చటగా మూడవ సారి గెలిచిన శ్రీదర్‌రెడ్డి ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యకర్తలు గునుకులకు పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు వికాస్, శ్రీనివాసులు, పవన్, చైతన్య, జయకృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డిని సన్మానించిన బీద దంపతులు



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త - వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధా న కార్యదర్శి బీద రవిచంద్రని నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న వారి నివాసంలో కావలి నియోజకవర్గం శాసన సభ్యుడు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అఖండ మెజారిటీతో గెలిచిన కావ్య కృష్ణారెడ్డిని సన్మానించిన బీద రవిచంద్ర, జ్యోతి దంపతులు ఆయనకి శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందించి ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే కురుగోండ్లకు పెంచలకోన వేదపండితుల అశీర్వచనం



**రాపూరు, జూన్8 ప్రభాతవార్త** వెంకటగిరి నియోజకవర్గం నూతన ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ దంపతులకు శనివారం పెంచకోన దేవస్థానేం వేదపండితులు ఆశీర్వచనాలు ఆందజేసి స్వామి వారి ప్రసాదాలు, ఆందజేశారు. దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యుడు పీర్ల సోమయ్య ఆధ్వర్యంలో ఆలయ ప్రధనార్చకుడు రామయ్య స్వామి, ఆలయ ఉప కమిషనర్ జె. విజయ సాగర్ బాబు, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ పలువురు వేదపండితులతోకలసి వెంకటగిరిలోని ఎమ్మెల్యే నివాసానికి వెల్లి వారికి స్వామి వారి తీర్ధ ప్రసాదాలను, వేదపండితులు ఆశీర్వచనాలుఆందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు పెంచలకోన దేవస్థానం అభివృద్ధికి చేపట్టవలసిన మాస్టర్ ఫ్లాన్ గురించి పీర్ల సోమయ్య వివరించారు. త్వరలో తాను కోనకు వచ్చి దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకోనిదేవస్థానం అభివృద్ధికి చేపట్టాల్సిన విషయాలపై చర్చిస్తానని ఏమ్మేల్యే వారికి చెప్పారు. స్వామి వారి దర్శనానికి ముఖ్యమంత్రిగా భాద్యతలు స్వీకరించిన తరువాత నారా చంద్రబాబు నాయుడు కూడా వస్తారని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని సన్మానించిన కమిషనర్



**బుచ్చి జూన్ 8 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యురాలుగా విజయం సాధించిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని బుచ్చిరెడ్డి పాళెం కమిషనర్ ఇ.వి రమణ బాబు శాలువతో సన్మానించారు. ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు బాగా ఆదరించారని మంచి మెజార్టీతో గెలుపొందారని ఆయన ప్రశంసించారు.

## పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత : ఎస్పి ఆరిఫ్ హఫీజ్



**నెల్లూరు క్రైం, జూన్ 8, ప్రభాతవార్త:** జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రధమ కర్తవ్యంగా భావించి ఎల్లవేళలా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పి ఆరిఫ్ హాఫీజ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే నిర్వహించి అర్జీలను స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కారి స్తానని భరోసా కల్పించారు. పారదర్శకతతో కోరుకున్న చోటుకే ఖాళీల ఆధారంగా స్థానచలనం చేసిన జిల్లా ఎస్పికి సిబ్బంది కృతజ్ఞత తెలియజేశారు. విధినిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరించారు. డిపిఓ పరిపాలన విభాగ అధికారులకు ఆయా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగు ఆదేశాలు, సూచనలు చేశారు. బదిలీలు, గ్రేడ్ ఇంక్రిమెంట్, బదిలీలు, సస్పెండ్ నుండి రిలీవ్, సర్వీసు సంబంధిత సమస్యలు డిప్యుటేషన్, భద్రత, ఆరోగ్య భద్రత, హౌసింగ్ లోను, అనారోగ్యం కారణంగా బదలాయింపు సంబంధిత అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు అర్జీలు స్వీకరించారు. సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి, అపరిష్కృతంగా ఉన్న పనులను తక్షణమే పరిష్కారం నిమిత్తం, తగిన సూచనలు చేసి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు.


## సరైన ధ్రువపత్రాలు లేని ఏడు వాహనాలు సీజ్

**ఉదయగిరి, జూన్8, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని సర్కిల్ పరిధిలో ఎన్నికల సమయంలో న్విహించిన కాటన్ సెర్చ్‌లో భాగంగా ఉదయగిరి లోని యూనియన్ రోడ్డులో సరైన ధ్రువపత్రాలు లేని 7ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకు న్నట్లు సీఐ వి. గిరిబాబు తెలి పారు.



ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల నిర్వహణలో భాగంగా పోలీసు సిబ్బందితో కలిసి నిర్వహించిన కార్డెన్ సర్చ్‌లో ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాదీనంచేసుకోవడం జరిగిందని తెలిపారు. ద్విచక్ర వాహనాలకు సంబంధించి వాటి యజమానులు సరైన ధ్రువపత్రాలు లైసెన్సులు తీసుకుని వచ్చి తమ వాహనాలను తీసుకుని వెళ్ళోచ్చని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు చేపట్టి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. గడువులోపల వాహనదారులు ఉదయగిరి పోలీస్‌స్టేషన్లో తమ ధ్రువపత్రాలు జమ పరచాలని తెలిపారు. ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సుదగ్ధం




**ఉలవపాడు, జూన్ 8, ప్రభాతవార్త** నేషనల్ హైవే 16లో ఉలవపాడు మండలం చాగల్లు పోలేరమ్మ గుడి సమీపాన శనివారం తెల్లవారుజామున 2.15 నిమిషాల సమయంలో చెన్నై నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న శ్రీ తులసి ట్రావెల్స్ స్లీపర్ కోచ్‌లో అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగాయి. అది గమనించిన బస్సు సిబ్బంది వెంటనే బస్సులో ప్రయాణిస్తున్న 33 మంది ప్రయాణికులను సురక్షితంగా వెనకవైపు ఎమర్జెన్సీ డోర్‌ను ఓపెన్ చేసి ప్రయాణికులను కాపాడగలిగారు. అనంతరం ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయగా ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన తెలిసిన వెంటనే ఉలవపాడు పోలీసులు జరిగిన ఘటనపై సిబ్బందిని అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ బస్సులో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని వారు తెలియజేశారు.



## ప్రజలకు అశాంతి కలిగించే చర్యలు ఎవరు చేపట్టినా ఉపేక్షించేది లేదు



**ఉదయగిరి, జూన్8, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎన్ని కల కౌంటింగ్ తర్వాత పలుచోట్ల అవాంఛనీయ సంఘటనలు జరు గుతాయన్న సమాచారంతో పోలీ సులు అప్రమత్తమై య్యారు . ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తుఏర్పాటు చేసినట్లు సిఐ వి. గిరిబాబు తెలిపారు. ఈ కార్యక్ర మంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో జయాపజయాలు సర్వసాధారణమని, ఏ పార్టీలు కూడా వ్యక్తిగతంగా తీసుకోకుండా సామరస్యంగా ఉండి ప్రజలుప్రశాంతమైన వాతావరణంలో జీవించే విధంగా తోడ్పడాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా నగరంలోని పలువురితో చర్చించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండల పరిధిలోని ఎక్కడా కూడా పార్టీల పరంగా వ్యక్తిగత కారణాలతోనైనా గొడవలు సృష్టించాలనుకుంటే పోలీస్‌శాఖ చట్టపరమైన కఠిన చర్యలు చేపడుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అందుకు తగ్గట్టుగా గ్రామాల్లో పోలీస్‌శాఖ తమ సిబ్బందితో కావాల్సిన అన్ని చర్యలు చేపట్టిందని ఎవరు కూడా ఎలాంటి అపోహలకు తావియ్యవద్దని ప్రజలకు ఈ సందర్భంగా ఆయనకోరారు. ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఉదయగిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి రూ.50 వేలు



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త - వైద్యం** నగర నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్‌కు చెందిన టిడిపి కార్యకర్త బాబు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని 3వ డివిజన్ ప్రెసిడెంట్ గోవర్ధన్, రమణలు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యే నారాయణ విచారం వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతుడు బాబు భార్య రహమతున్నీసాకి నారాయణ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం కింద రూ. 50 వేల చెక్కును టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లతో కలిసి నెల్లూరు గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో ఆయన అందజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ సిటీ నుంచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు తన కుటుంబ సభ్యులతో కలిసి సంక్షేమనిధిని సమకూర్చడం జరిగిందన్నారు. ఆ సంక్షేమ నిధి నుంచి టిడిపి శ్రేణులను అన్నీ విధాలా ఆదుకోవడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బా రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజా నాయుడు, నగర అధ్యక్షుడు మామిడాల మధు, తదితరులు పాల్గొన్నారు.


## వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం





**పెంచలకోన(రాపూరు), జూన్8ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణోత్సవం శనివారం పెంచలకోనలోని స్వామి వారి ఆస్థానమండపంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్ల వారుజామునస్వామి వారి మూలమూర్తికి అభిషే కం, పూలాంగి సేవ, గో పూజ నిర్వహించారు. ఉద యం 10 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబా యమా నంగా ఆలంకరింప చేసిన తదుపరివేద పండి తులు వేదమంత్రో చ్ఛర ణల మద్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ఉత్స వం నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. బ్రహ్మో త్స వాల అనంతరం వచ్చిన మూడవ శనివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని, స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్స వాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఆలయ డిప్యూటీ కమీషనర్ విజయ సాగర్ బాబు,, ఇతర సిబ్బంది పర్యవేక్షించగా, స్వామి వారిపూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చకస్వాములు శశిస్వామి, మధుస్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

## నీట్ ఫలితాల్లో అకాష్ విద్యార్థుల ప్రతిభ




**నెల్లూరు, జూన్8 ప్రభాతవార్త-విద్య** ఎన్‌టిఏ ప్రకటించిన జాతీయస్థాయి నీట్-2024 ఫలితాల్లో నగరంలోని స్థానిక ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ విద్యార్ధులు ప్రతిబ కనపరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులతో సంస్థ ప్రతినిధులు నగరంలో కేవిఆర్ సెంటర్ నుండి రవీంద్రనాద్ ఠాకూట్ మండపం వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ బిజినెస్ హెడ్ ధీరజ్‌కుమార్ మిశ్రా మాట్లాడుతు నెల్లూరు శాఖకు చెందిన తమ విద్యార్థి సుహాస్ 720 మార్కులకు గానూ 715 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 162 మార్కులు సాధించటం జరిగిందన్నారు. తమ విద్యార్థి ఇంతటి విజయాన్ని సాధించేందుకు తాము అందించిన అత్యుత్తమ శిక్షణ కారణమన్నారు. ఒత్తిడిలేని విద్యను అత్యుత్తమ టెక్నాలజీతో అందించటం తమ విద్యాసంస్థల విజయానికి నాంది అని కొనియాడారు. 20లక్షల మంది విద్యార్థులు 2024లో నీట్‌కు హాజరు అయ్యారని, అందరిలో తమ విద్యార్థులు ఉత్తమంగా నిలువటం గర్వ కారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత విజయాలు సాధించేందుకు కృసిచేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ర్యాంకులు సాదించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ అనూషా



**సీతారామపురం మే 8 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సీతారామపురం హరిజనవాడలో ఎస్ఐ అనూషా సిబ్బందితో క్టాన్ సర్చ్ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతు గ్రామంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో యువత వ్యాసనాలకు బానిసలు కాకుండా వాటికి దూరంగా ఉండాలని ఆమె సూచించారు. మద్యం త్రాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని తెలిపారు. అనంతరం ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

## కాకర్ల విజయంపై సంబరాలు



**వింజమూరు, జూన్8 ,ప్రభాతవార్త :** ఉదయగిరి ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ అఖండ విజయం సాధించడం పట్ల వింజమూరు బిసికాలనీలో నాయీబ్రాహ్మణలు సంబరాలు చేశారు. వింజమూరు మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి కేక్‌ను కట్‌చేసి కాకర్లకు శుభాకాంక్షలు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, కాకర్ల సురేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఎన్నికల్లో పోటీచేసి ఇంతకుముందు తెలుగుదేశం పార్టీ నేతలు సాధించలేని మెజార్టీ రికార్డును కాకర్ల సాధించారు. ఉదయగిరి కోటను టిడిపి అడ్డాగా మార్చారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులు 164స్థానాలు సాధించి తిరుగులేని మెజార్టీ సాధించారన్నారు. రాష్ట్రంలో గడిచిన 5సంవత్సరాల్లో సాగిన రాక్షసపాలనను వధించిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. కాకర్ల సురేష్ రెండేళ్ళుగా చేసిన సేవా నిరతికి ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు గొ ంగటి రఘునాథరెడ్డి, గూడా నరసారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి , తాళ్ళూరి రమణయ్య, తాళ్ళూరి మాధవ, వెంకటరత్నం, కనియంపాటి శ్రీనివాసులు, చల్లా మాల్యాద్రి, కొండపల్లి వెంకటేశ్వర్లు, జి.మధుసూధన్‌రెడ్డి, యల్లాల రమణారెడ్డి, ఐటిడిపి నాయకులు ఆరికొండ శ్రీనివాసులు, భోజనపు ఆనంద్, వార్డుమెంబర్ వెంకటరత్నం, పల్లా కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొలిదశలో వ్యాధి నివారణ సులభం



**వింజమూరు, జూన్8, ప్రభాతవార్త :** నేటి సమాజంలో వయసుతో సంబంధం లేకుండా ఎక్కువగా మెదడులో కణితలు, మెదడు క్యాన్సర్ వస్తుందని ఈ లక్షణాలను తొలిదశలో గుర్తిస్తే వ్యాధి నివారణకు సులభమైన మార్గాలున్నాయని రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ మాశిలామణి పేర్కొన్నారు. శనివారం వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే సందర్భంగా స్థానిక మాశిలామణి వైద్యశాలలో మెదడులో కణితలు , క్యాన్సర్‌నివారణ పై అవగాహనా సదస్సును నిర్వహించారు. మానవశరీరంలో అన్ని అవయవాల పనితీరును నియంత్రించేది, నిర్వర్తించేది మెదడే అన్నారు. ఇంతటి కీలకమైన మెదడులో కణితి ఏర్పడితే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉందన్నారు. వీలైంత త్వరగా కణితలను గుర్తిస్తే నయం చేయవచ్చన్నారు. వీటన్నింటికి అవగాహన అవసరమన్నారు. కణిత అంటే ఒక నియంత్రణ లేకుండా అసాధారణంగాకణాలు పెరగడం, ఒక ముద్దలా తయారు కావడం జరుగుతుందన్నారు. సాధారణంగా శరీరంలోని కణాలు ఒక దశకు వచ్చిన తర్వాత మృతిచెందుతాయన్నారు. వీటిని భర్తీ చేసేందుకు కొత్త కణాలు పుట్టుకొస్తుంటాయన్నారు. ఇవి ఒక దగ్గరకు చేరి చివరికి కణితలా మారుతాయన్నారు. ఇవి శరీరంలో ఎక్కడైనా ఏర్పడవచ్చాన్నారు. కొన్ని కణితలు ఇతర అవయవాల నుంచి వచ్చి మెదడులో తిష్టవేస్తాయన్నారు. మెదడులో కణితలు ఏ వయసులోనైనా రావచ్చన్నారు. కొన్ని రకాల కణితలకు కారణం జన్యుకణాలు కావచ్చుని, మొబైల్ ఫోన్‌లు ఎక్కువగా వాడడం వలన మెదడులో కణితలు ఏర్పడతాయ అపోహ ఉందని అది ఏమాత్రం కాదన్నారు. మెదడులో కణితలున్నచోట లక్షణాలు కన్పిస్తుంటాయని కణిత ఏర్పడుతుందన్నప్పుడు మెదడులో నొప్పి తీవ్రత ఎక్కువగా ఉంటుందని , తలనొప్పి ఎడతెరిపి లేకుండా ఉంటుందన్నారు. దగ్గు, నవ్వు, అరవడం, వ్యాయామం చేయడం వలన తలలో వత్తిడి పెరుగుతుందని ఇలాంటి సమయాల్లో పొడుస్తున్నట్లు నొప్పి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యపరిక్షలు చేయించుకొని త్వరితగతిన చికిత్స పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుబాషాభివృద్ధికి రామోజిరావు సేవలు మరువలేనివి



**కలువాయి జూన్ 8 ప్రభాతవార్త :** తెలుగుబాషాభివృద్దికి చెరుకూరి రామోజిరావు చేసిన సేవలు తెలుగురాష్ట్రాల ప్రజలు ఎప్పటికి మరచిపోలేరని మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పేర్కున్నారు. ఈనాడు సంస్దల చైర్మన్ రామోజిరావు మృతి పట్ల స్దానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రామోజిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నివాళులర్పించారు. సాదరణ వ్యక్తిగా రామోజిరావు జీవితాన్ని ప్రారంభించి అసాదరణమైన స్దాయికి ఎదిగి పత్రికారంగంలో గొప్పవ్యక్తిగా అనేక అవార్డులు అందుకున్న అక్షర తపస్వి అని వారు కొనియాడారు. బుల్లితెర, చలనచిత్రరంగంలో అడుగుపెట్టి ఎంతో మంది కళాకారులను పరిచయం చేసిన ఘనత రామెజిరావుకే దక్కిందని వారు కొనియాడారు. సమాజంలో చైతన్యం నింపేందుకు రామోజి రావు కలమే ఆయుదంగా అహర్నిశలు శ్రమించారని ఈ సందర్బంగా వాక్తలు మాట్లాడారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లునాయుడు, మాజీ మండల ఉపాధ్యాక్షులు చల్లా శ్రీనివాసులురెడ్డి, నాయకులు చల్లా రఘురామిరెడ్డి, నూతేటి నరసింహులు, శివారెడ్డి తదితరులు పాల్గోన్నారు

## శ్రీరామచంద్రుడికి పట్టు వస్త్రాలు సమర్పించిన అచ్చాల



**చేజర్ల మే 8 ప్రభాతవార్త :** మండలంలోని కొలపనాయుడుపల్లి గ్రామంలో వెలసియున్న రామాలయంలో శ్రీరామచంద్రునికి శనివారంటిడిపి సీనియర్‌నాయకులు అచ్చాల నారాయణరెడ్డి వారి సతీమణి పద్మావతి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్బంగా ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా ఆనం రామనారాయణరెడ్డి విజయం సాదించడంతో మేలతాళాలతో సీతా రామ లక్ష్మణ ఆంజనేయస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అలాగే 101 టెంకాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డికి మంత్రి పదవిరావాలని వారిని దేవుడ్ని ప్రార్దించినట్లు తెలిపారు. అచ్చాల సుబ్బారెడ్డి, గ్రామస్తులు పాల్గోన్నారు

## రామోజీ మరణం తీరని లోటు

**కావలి, జూన్ 8 ప్రభాతవార్త :** ఈనాడు, రామోజీ గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మరణం తీరని లోటు అని పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తెలిపారు. రామోజీ అంటే తెలుగు రాష్ట్రాలలో తెలియని వారు లేరన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, ఆయన విజ్ఞాన పాటవాలు ఎంతో అపురూపమని కొనియాడారు. సామాన్యుడుగా జీవితం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారన్నారు. సినీ రంగంలో ఎంతోమంది సామాన్య కళాకారుల్ని పరిచయం చేసిన ఘనత రామోజీకే దక్కిందన్నారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలు మరువరానివన్నారు. రామోజీ పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్దిస్తున్నామని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## రామోజీరావ్‌కు జర్నలిస్టుల అశృత నివాళులు



**వింజమూరు, జూన్8, ప్రభాతవార్త :** మీడియా సామ్రాజ్య అధినేత, తెలుగు పత్రికా రంగానికి ఎనలేని కృషి చేసి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సాధించుకున్న నిత్య కృషీవలుడు, ఈనాడు సంస్థల వ్యవస్థాపకుడు చెరుకూరు రామోజీరావ్‌కు వింజమూరు జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. శనివారం వింజమూరు పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామోజీరావ్ మరణం అత్యంత బాధాకరమని, తెలుగువారి హృదయంలో చెరగని ముద్ర వేసుకున్నారని, ఆయన అడుగుపెట్టిన ప్రతి రంగంలోను చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఆయన లేని లోటు బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నాయకులు చేబ్రోలు వసంతకుమార్, మిడదాల హజరత్‌రెడ్డి, సాదం నర్సింహులు, ముంతా ఉమామహేశ్వరరావ్, అంకినపల్లి జయరామిరెడ్డి, లెక్కమనేని రాజేష్‌నాయుడు, కూని హజరత్‌రెడ్డి, గువ్వల రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యే కావ్యను సత్కరించిన బీద దంపతులు




**కావలి, జూన్ 8 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని(కావ్య కృష్ణారెడ్డి) టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఆయన సతీమణి జ్యోతి దంపతులు ఘనంగా సత్కరించారు. శనివారం బీద నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే కావ్యను దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేసి అభినందించారు. కావలి నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో కావ్య కృష్ణారెడ్డి విజయం సాధించడం పట్ల బీద దంపతులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## దినేష్‌రెడ్డిని అబినందించిన టూ టౌన్ సీఐ



**కోవూరు, జూన్ 8 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని శనివారం ఆయన స్వగృహంలో నెల్లూరు టూ టౌన్ సీఐ బాబి పుష్పగుచ్ఛంతో కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని కూడా మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. టీడీపీ బీసీ నాయకులు కృష్ణచైతన్య, తదితరులు ఉన్నారు.

## సంగంలో జోరువాన! అన్నదాతలలో ఆనందం!



**సంగం మే 8 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలో శనివారం సాయింత్రం ఎడతెరపలేని వర్షం కురిసింది. దీంతో రోడ్లన్ని జలమయ మైయ్యాయి. రెండో కారు వేసిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెద్దల సామెత ఈ సంవత్సరం నేరవేరనుందని చెప్పవచ్చు "ఏరుముందా. ఏకాసి ముందా "అన్న సామెత నిజమౌతుంది ఏకాశ మరో 40 రోజులు ఉంది కాగా ఏరే ముందు వచ్చేటట్టు కనిపిస్తుందని రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. దీనికి తోడు రాయలసీమలో కూడా వర్షాలు పడుతున్నాయని ,సుమారు 3 వేల క్యాసిక్కులు వరదనీరు సోమశిల డ్యామ్‌కు రావడం ఆనందం వుందని రైతులు చెబుతున్నారు. డ్యామ్‌లో పుష్కలకంగా నీరు రావాలని, జిల్లాలోని మైనర్, మేజర్ చెరువులన్ని జలకళతో కళకళలాడాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసినందుకు

**బుచ్చి మే 8 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆలయ ఇఒ విరుపార్ఘుల గిరికృష్ణా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. శనివారం జొన్న వాడలోని ఇఒ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్యకి, ట్రాన్స్‌కో అధికారులకు, పోలీస్‌శాఖ వారికి, మెడికల్ విభాగంకి, అగ్నిమాపక సిబ్బందికి, ఇరిగేషన్‌శాఖ వారికి ప్రత్యేకంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే అర్చ క్తులు, సిబ్బందికి కూడా ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు.



## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జూన్ 8 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగిసేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని మండలాల్లోనూ టీడీపీ మెజార్టీయే



**కోవూరు, జూన్ 8 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గానికి సంబంధించి ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాల్లో నియోజకవర్గం పరిధిలోని 5 మండలాల్లో కూడా తెలుగుదేశం పార్టీనే ప్రతి మండలంలో మెజార్టీ ఓట్లు సాధించడం జరిగింది. కోవూరు మండలానికి సంబంధించి 78 బూత్‌లకు గానూ 49,818 ఓట్లు పోల్ కాగా అందులో టీడీపీకి 29546, వైసీపీకి 17301 ఓట్లు పోల్ అయ్యాయి. దీంతో ఈ మండలంలో టీడీపీ 12245 ఓట్లు మెజార్టీ సాధించింది. అదేవిధంగా బుచ్చిరెడ్డిపాలెం మండలానికి సంబంధించి 78 పోలింగ్ బూత్‌లకు గానూ 53762 ఓట్లు పోల్ కాగా అందులో టీడీపీకి 31,614.. వైసీపీకి 19727 ఓట్లు పోల్ అయ్యాయి. ఈ మండలంలో సైతం టీడీపీ 11887 ఓట్లు మెజార్టీ సాధించింది. అదేవిధంగా కొడవలూరు మండలానికి సంబంధించి 55 పోలింగ్ బూత్‌లకు గానూ 33056 ఓట్లు పోల్ కాగా టీడీపీ 20266, వైసీపీకి 11553 ఓట్లు పోల్ అయ్యాయి. ఈ మండలంలో సైతం తెలుగుదేశం పార్టీ 8513 ఓట్లు మెజార్టీ సాధించింది. విడవలూరు మండలానికి సంబంధించి 51 పోలింగ్ బూత్‌లకు గానూ 33766 ఓట్లు పోల్ కాగా టీడీపీ 20794 ఓట్లు, వైసీపీకి 11743 ఓట్లు పోల్ అయ్యాయి. ఈ మండలంలో సైతం టీడీపీ 9051 ఓట్లు మెజార్టీ సాధించింది. ఇందుకూరుపేట మండలానికి సంబంధించి 62 పోలింగ్ కేంద్రాలకు గానూ 41682 ఓట్లు పోల్ అయ్యాయి. అందులో తెలుగుదేశం పార్టీకి 25468, వైసీపీకి 14647 ఓట్లు పోల్ అయ్యాయి. ఈ మండలంలో కూడా టీడీపీ 10821 ఓట్లు మెజార్టీ కౌవసం చేసుకుంది. మొత్తం మీద నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీకి 1,27,688 ఓట్లు పోల్ కాగా.. వైసీపీకి 74971 ఓట్లు పోల్ అయ్యాయి. మొత్తం మీద తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో ఐదు మండలాలకు సంబంధించి 52717 ఓట్ల మెజార్టీ కైవసం చేసుకుంది. ఈ ఐదు మండలాలకు సంబంధించి టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తల నిర్విరామ కృషి , 40 రోజుల పాటు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎన్నికల ప్రచారం కూడా పూర్తిగా కలిసి వచ్చాయి.

## ముగిసిన వింధ్యపరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు



**వింజమూరు, జూన్8, ప్రభాతవార్త :** వింజమూరు పట్టణానికి నైరుతీ దిక్కున వేంచేసియున్న వింధ్యపరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈనెల 4న అంకురార్పణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు మహాలక్ష్మి, పార్వతి, సరస్వతీ దేవి అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చి చివరి రోజు శాంతిస్వరూపిణి శ్రీవింధ్యపరమేశ్వరి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వింజమూరు భక్త బృందం, గ్రామస్తులు ఉభయదాతలుగా అమ్మవారికి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని సర్వాభరణ భూషితంగా, సుగంధభరిత పుష్పాలతో అలంకరించి అమ్మవారిని పల్లకీపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ నిర్వాహకులు, అమ్మవారి భక్తబృందం పాల్గొన్నారు.

## అక్షర యోధుడు అస్తమయం



**వింజమూరు, జూన్8, ప్రభాతవార్త :** తెలుగు వెలుగు, తెలుగుజాతి ఆణిముత్యం , ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరు రామోజీరావ్ పరమపదించడం బాధాకరం. వింజమూరు మండల టిడిపి కమిటీ శనివారం ప్రగాఢ సానుభూతిని తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో రామోజీరావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జర్నలిజాన్ని ఒక మలుపు తిప్పిన ఘనత రామోజీరావ్‌కే దక్కుతుందని మండల కన్వీనర్‌గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు , మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డిలు పేర్కొన్నారు. ఒకసామాన్య కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదిగి జర్నలిజంలో అడుగుపెట్టి విలువలతోకూడిన జర్నలిజాన్ని అందించాడన్నారు. అలాంటి వ్యక్తి మృతిచెందడం బాధాకరమన్నారు. రామోజీరావ్ ఆత్మకు శాంతి కలగాలని , ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు , నాయకులు యారం కృష్ణయ్య, వనిపెంట సుబ్బారెడ్డి, గురజాల వాసునాయుడు , గణపం సుదర్శన్‌రెడ్డి, పాములపాటి మాల్యాద్రి, ఎంఎస్ నాయుడు, ఆరికొండ శ్రీనివాసులు, సి.హెచ్.వసంతరావ్, యల్లాల బాలాజీ , ,గున్నం శ్రీనివాసులురెడ్డి, జి.శ్రీనివాసులు, హరిబాబు, టిడిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు నివాళ్లు



**మనుబోలు, జూన్ 8, ప్రభాతవార్త :** ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మరణం రాష్ట్రానికి తీరని లోటని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక కోదండరామపురం టీడీపీ కార్యాలయంలో తిరుపతిపార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున మృతి చెందిన రామోజీరావు మరణానికి సంతాప సూచికంగా ఆయన ఫొటోకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెరుకూరి రామోజీరావు ఒక పల్లెటూరిలో జన్మించి అంచలంచలుగా అనేక వ్యాపారాలు చేసి ఎదిగి ఈనాడు పత్రికను స్థాపించి ఎంతో పత్రికా రంగానికి సేవ చేశారని కొనియాడారు. రామోజీరావు మృతి అటు పత్రికా రంగానికి, ఇటు తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ శ్రద్ధాంజలి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేరెడ్డి పట్టాభి రామిరెడ్డి, కలికి రమేష్‌రెడ్డి, కలికి సుధీర్‌రెడ్డి, మారంరెడ్డి రమణారెడ్డి, రావుల అంకయ్య, రాయపాటి కిరణ్‌కుమార్, పచ్చిపాల చంద్రశేఖర్‌రెడ్డి, బండ్ల హరి, జనసేన నాయకులు పవన్, రవి, పునోద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జూన్ 8 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## రామోజీరావు మృతి తెలుగు భాషకు తీరని లోటు



**బిట్రగుంట, జూన్ 8 ప్రభాతవార్త :** అక్షర శిల్పి, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతి తెలుగు భాషకు తీరని లోటు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బోగోలులోని టిడిపి కార్యాలయంలో శనివారం రామోజీరావు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. దిన పత్రికతో తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయడంతో పాటు బుల్లితెర, చలనచిత్ర రంగాలలో అడుగుపెట్టి ఎంతో మంది కళాకారులకు అవకాశాలు కల్పించారన్నారు. ఆయన నిర్మించిన ఫిలిం సిటీ ఒక అద్భుత మన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, లక్కాకుల మాధవరావు, సూరపనేని మస్తాన్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయ భావాలు కల్గిన రామోజీరావుని కోల్పోవడం తీవ్ర విచారకరం



**బిట్రగుంట, జూన్ 8 ప్రభాతవార్త :** అభ్యుదయ కమ్యూనిస్టు భావాలు కల్గిన తెలుగు భాష కోవిదుడు రామోజీరావు మృతి తీరని లోటు అని సిపియం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు మండల సిపియం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రామోజీరావు ఒక వ్యక్తి కాదని ఒక వ్యవస్థ అని తెలిపారు. ఆయన నెలకొల్పిన పలు రంగాలలో వేలాది మంది ఉపాధి పొందుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## హైకోర్టు న్యాయవాది పావని శివకుమార్‌కు అభినందనలు



**కావలి రూరల్, జూన్ 8 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయవాది పావని శివకుమార్ శనివారం తిరుమల తిరుపతి దేవస్థానానికి పాదయాత్ర చేపట్టిన సందర్భంగా లోక్‌అదాలత్ సభ్యులు యం. మాలకొండారెడ్డి ఆయనకు సంఘీభావం తెలియజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ గతంలో కావలి నుండి మూడు సార్లు సైకిల్ మీద తిరుమలకు వెళ్లి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా హైదరాబాద్ నుండి ఢిల్లీకి మోటార్‌సైకిల్‌పై శాంతియాత్ర చేపట్టడం జరిగిందన్నారు. శివకుమార్ ప్రజల్లో సామాజిక చైతన్యం తీసుకువచ్చి సాంఘిక సేవా కార్యక్రమాలు చేస్తూ నేడు యువతకు ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలు పెంపొందించుకోవడానికి ఈ పాదయాత్ర తోడ్పడుతుందన్నారు. హైకోర్టు న్యాయవాది శివకుమార్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో వుంటూ సామాజిక సేవ, ఆధ్యాత్మిక సేవ కూడా ప్రజలకు అందజేయాలని పాదయాత్ర లక్ష్యమన్నారు. యువత దీనిని స్ఫూర్తిగా తీసుకొని క్రమశిక్షణ నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతనతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పావని ప్రసాద్, టి.మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటూరి అభిమానులు తిరుమలకు పాదయాత్ర



**కందుకూరు,జూన్ 8,ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికలలో కూటమి విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంతో పాటు అత్యదిక మెజారిటీతో ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్యే అయిన సందర్భంగా ఇంటూరి అభిమానులు తమ మొక్కు చెల్లించు కోవడానికి తిరుమలకు కాలినడకన శనివారం బయలుదేరారు.కందుకూరులోని అంకమ్మతల్లి దేవాలయం నుంచి తిరుమలకు బయలుదేరిన అబ్బూరి వేణు, అబ్బూరి చందు, మధిర బ్రహ్మరూప్, పత్తిపాటి పవన్,మద్దెల సాయి, వేములూరి బ్రహ్మం,తదితరులు ఉన్నారు. వారికి పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావుతో పాటు పలువురు టిడిపి నేతలు సంఘీభావం తెలిపారు.

## రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి, జూన్ 8 ప్రభాతవార్త :** అక్షరశిల్పి, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు అని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన మృతి దిగ్భ్రాంతిని గురిచేసిందన్నారు. కావలి ముసునూరు టిడిపి కార్యాలయంలో శనివారం రామోజీ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అక్షరాలకు గొప్పతనం తెచ్చిన వ్యక్తి రామోజీ అన్నారు. ఈనాడు దినపత్రికను స్థాపించి అతి తక్కువ సమయంలోనే పాఠకుల హృదయాలను దోచుకున్నారన్నారు. దినపత్రిక ద్వారా తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. బుల్లితెర, చలనచిత్ర రంగంలో అడుగుపెట్టి ఎంతో మంది కళాకారులకు అవకాశాలతో పాటు ఉపాధి కల్పించారన్నారు. ఆయన నిర్మించిన రామోజీ ఫిలిం సిటీ ఒక అద్భుతమని కొనియాడారు. నిబద్ధతతకు, పట్టుదలకు, నిజాయితీకి నిలువటద్దం రామోజీ అన్నారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, టిడిపి నేత పోతుగంటి శ్రీకాంత్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## నేడు నాగవరప్పమ్మ ఆలయ 18వ వార్షికోత్సవం

**బిట్రగుంట, జూన్ 8 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని కొత్తూరు గ్రామంలో వేంచేసి వున్న శ్రీ నాగవరప్పమ్మ దేవత దేవస్థాన 18వ వార్షికోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా జరిగే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

## పేద పిల్లలకు భోజన ప్యాకెట్లు వితరణ



**కావలి రూరల్, జూన్ 8 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కందికట్టు నారాయణ అన్న కందికట్టు కోటేశ్వరరావు సతీమణి స్వర్గీయ కందికట్టు స్వర్ణలత(జ్యోతి) మూడవ వర్ధంతి సందర్భంగా శనివారం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ద్వారా పేద పిల్లలకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా అవకాశం వున్నప్పుడల్లా పేదలకు భోజనం వితరణ చేస్తున్న కందికట్టు నారాయణకు ధన్యవాదాలు తెలిపారు.నేడు కూడా పేద పిల్లలకు భోజన ప్యాకెట్లు వితరణ చేయడం సంతోషంగా వుందని తెలిపారు. స్వర్గీయ స్వర్ణలత పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

## కోటంరెడ్డి సోదరులతో అజీజ్ భేటీ



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆయన సోదరుడు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డిలతో శనివారం నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి సోదరులు ఆయనకు స్వాగతం పలికారు. కోటంరెడ్డి సోదరులకు అభినందనలు తెలియజేసారు. అనంతరం అబ్దుల్ అజీజ్‌ను కోటంరెడ్డి సోదరులు సత్కరించారు.

## ఎమ్మెల్యేలకు పీహెచ్‌పిలు అభినందనలు



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవవార్త – వైద్యం :** సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన నెల్లూరు రూరల్ టిడిపి ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని, కోవూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని వారి నివాసాల్లో శనివారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య ఆధ్వర్యంలో వారిని కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి,అభినందనలు తెలియజేసారు.ఈకార్యక్రమంలో పిహెచ్‌పి నాయకులు దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాదు, చిట్లూరి వీరయ్య, ఉప్పలపాటి రామదాసు పాల్గొన్నారు

## పత్రికారంగంలో రామోజీరావు సేవలు చిరస్మరణీయం



**వరికుంటపాడు,జూన్ 8,ప్రభాతవార్త :** పత్రికారంగంతో పాటు భారతీయచలనచిత్ర రంగంలో రామోజీరావు చేసిన సేవలు చిరస్మరణీయం అని వరికుంటపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రా మధుసూధన్‌రావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతి చెందడం పట్ల తెలుగుదేశం పార్టీ నేతలు సంతాపాన్ని తెలిపారు.రామోజీరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు మాట్లాడుతూ రామోజీరావు మృతి చెందడం రెండు తెలుగురాష్ట్రాల ప్రజలకు తీరని లోటు అని అన్నారు. ఆయన సమజంలో ప్రజల్లో చైతన్యం కల్పించిన వ్యక్తి అని ,ఎన్టీఆర్ లాంటి మహోన్నతమైన వ్యక్తి రామోజీ రావు అని కొనియాడారు.సమాజంలో మార్పు కోసం కృషి చేసిన మహానీయుడు రామోజీ రావు అని పేర్కొన్నారు. తెలుగవాడి గా ప్రపంచ ఖ్యాతి పొందిన వ్యక్తి రామోజీరావు అని ఆయన మృతి చెందడం తీవ్ర భాధాకరం అన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ తరుపున సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య,మండల పార్టీ ప్రధానకార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్,మండల తెలుగుయువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మినారాయణ,నేతలు అంద్రా బాలగురవా ఒడ్డి, పోకా మహేష్,కామెపల్లి వెంకటరత్నం,తెల్లగొర్ల వెంకటయ్య, పేరం సుధాకర్ రెడ్డి, సుంకర రాధా కృష్ణ మానం కొండలరావు,తాతపూడి లాభాన్,వెంగళరావు,పొద మాధవ్,అంద్రా శివరామిరెడ్డి,ఆరికొండ వెంకటరత్నం,మాధవ్,మైనంపాటిమాల్యాద్రి,ఉప్పుటూరినారయ్య,వెంగళరావుతదితరనేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కుతీర్చుకున్న కార్యకర్తలు



**వలేటివారిపాలెం జూన్ 8, ప్రభాతవార్త :** మండలంలోని కాకర్లపాలెంకు చెందిన పలువురు తెదేపా కార్యకర్తలు శనివారం మాలకొండ శ్రీ మాల్యాద్రిలక్ష్మీ నరసింహస్వామికి 101 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. కందుకూరు తెదెపా అభ్యర్ది ఇంటూరి నాగేశ్వరరావు ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిస్తే 101 టెంకాయలు కొడతామని ఎన్నికలకు ముందు మాలకొండ స్వామికి మొక్కుకున్నట్లు కొండలరావు,రత్తయ్య తదితరులు తెలిపారు.దీంతో ఆయన అత్యధిక మెజారిటీతో గెలవడంతో మొక్కుతీర్చుకున్నట్లు చెప్పారు.

## రామోజీ మృతికి ప్రముఖుల సంతాపం



**కందుకూరు, జూన్ 8,ప్రభాతవార్త :** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి పట్ల కందుకూరు లో పలువురు ప్రముఖులుతమ సంతాపం తెలిపారు. 1936 నవంబరు 16న ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లాలో ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన రామోజీరావు అంచెలంచెలుగా ఎదిగారు.పత్రికా రంగం నుంచి మొదలై సినిమా నిర్మాణంపై దృష్టి సారించారు. 1983లో ఉసాకిరణ్ మూవీస్ ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించారు. ఈ బ్యానర్‌లో తెలుగు,హిందీ, తమిళం, మలయాళం, కన్నడ,మరాఠీ,బెంగాలీ సహా 80కి పైగా విభిన్న బాషల్లో చిత్రాలు నిర్మించారు. హైదరాబాద్‌లో రామోజీ పిల్మ్ సిటీతో ప్రపంచ సినిమాను హైదరాబాద్ వైపు చూసేలా చేశారు.ప్రాంతీయ చానెల్‌ల రారాజుగా ఈనాడు, ఈటివి,ఈటివి భారత్ తదతర ప్రాంతీయ బాషల లో చానల్ ప్రసారాలు,అవార్డులు ఎన్నో ఆయన సొంతం,కరోనా సమయంలో 2 రాష్ట్రాల ముఖ్యమంత్రుల రిలీఫ్ పండ్‌కు 10కోట్ల విరాళం ఇచ్చారు.12 టివీ చానల్స్,పత్రికా అధినేతగా ఉన్నా సింపుల్‌గా ఉంటారు. అయన మృతి పట్ల అందరూ ఆయన ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు.ఎంతో మందికి తమ సంస్థల ద్వారా ఉపాధి కల్పించి వారి మనసులలో సుస్థిర స్థానం ఎర్పరచుకున్నారు. ఆయనకు ప్రముఖుల నివాళి.

**కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు :** తన సంతాపం తెలుపుతూ రామోజీరావు ఉత్తమ విలువలతో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మన అందరి శ్రేయోభిలాషి అని అన్నారు.రామోజీరావు గారి మరణం అక్షర భీష్ముడి నిర్యాణం అని,ప్రకృతి విపత్తుల సమయంలో ఈనాడు సంస్థల తరపున చేసిన సేవా కార్యక్రమాలు చరిత్రలో నిలిచి పోయాయని అన్నారు.50 ఏళ్ళ ప్రస్థానంలో ప్రతి తెలుగు కుటుంబానికి ఈనాడు పత్రికతో అనుబందం విడదీయరానిదని అన్నారు.రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు.

**మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి :** రామోజీరావు మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అని పత్రికా రంగంతో పాటు,వ్యవసాయ రంగంలో రైతులకు అదునిక వ్యవసాయ పద్ధతులను ఎప్పటికప్పుడు తెలసేలా అన్నదాత ద్వారా పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈనాడు గ్రూపు సంస్థల ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి కల్పించారని అన్నారు.ఆయన మృతికి తన సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాడసానుభూతిని తెలిపారు.

**ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు :** రామోజీరావు పత్రికా రంగంలోనే కాకుండా రామోజీ పిల్మ్‌సిటి నిర్మాణంతో, వ్యవసాయరంగంలో, సూచనలు ఇస్తూ అన్నదాత మ్యాగజైన్ ద్వారా రైతులకు అండగా నిలిచారని ఎంతో మందికి మార్గదర్శిగా నిలిచారని అన్నారు.ఆయన మృతి తెలుగు వారు అందరికి తీరని లోటు అని తన సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ :** ఈనాడు గ్రూపు సంస్థల ద్వారా ఎందరికో ఉపాధి కల్పించడంతో పాటు, ఎందరికో మార్గదర్శకులుగా, పత్రికా రంగంలో ప్రజల పక్షాన నిలిచి వాస్తవాలు పాలకుల దృష్టికి తేవడంలో ఈనాడు అందరికీ అదర్శంగా ఉండేలా చేసిన ఘనత రామోజీరావుకే దక్కుతుందని తెలిపారు.ఆయన మృతి తెలుగు వారి అందరికీ తీరనిలోటు అన్నారు. వారి కుటుంబానికి తన సంతాపం సానుభూతిని తెలిపారు.

**పాత్రికేయుల సంతాపం :** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత మృతి పట్ల పాత్రికేయులు తమ సంతాపంతో పాటు వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీనియర్ పాత్రికేయులు, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత కంచర్ల రామయ్య,ఇండియన్ బయో ఇండస్ట్రీస్ అధినేత ఈనాడు మాజీ పాత్రికేయుడు ఎన్,కోటేశ్వరరావు,గుడ్లూరు మాజీ ఈనాడు పాత్రికేయుడు ఆలూరి వెంకట హనుమంతరావు,కందుకూరులో పనిచేస్తున్న అన్ని పత్రికల పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా చానల్,కెమెరామెన్‌లు,రామోజీరావు మృతికి తమ సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.

## రామోజీరావురావు మృతి చాల బాదాకరం



**వెంకటాచలం జూన్ 8 ప్రభాతవార్త :** బారతీయ మీడియా రంగములో విప్లవాత్మకమైన మార్పులు తీసుకోని దార్శినికుడు రామోజీరావు మృతి మీడియా,రంగానికి,తెలుగుజాతీ ప్రజలకు తీరని లోటుని వెంకటాచలం మండల అద్యక్షులు గుమ్మడి రాజాయాదవ్ తెలిపారు.సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సూచనల మేరకు రామోజీరావు మృతి సంతాపం తెలియజేశారు.మీడియా రంగములో రామోజీరావు శిఖరం అయన లేని లోడు జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. అయన మరణం తెలుగు ప్రజలకే కాదు, దేశానికి తీరని లోటు అన్నారు.రామోజీరావు అత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనో దైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాం అన్నారు.

## రామోజీరావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీద రవిచంద్ర యాదవ్


**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగు ప్రజల భావోద్వేగం రామోజీరావు అని, తెలుగువారితో రామోజీరావుది విడదీయలేని అనుబంధం ఉందని జర్నలిజం రంగంలో ఆయన లేని లోటు పూడ్చలేనిది. బుల్లి తెర, సినీ రంగం, పర్యాటకం, అతిథ్యం, జర్నలిజం ఇలా ఎంచుకున్న రంగం ఏదైనా రామోజీ రావు తనదైన ముద్రవేశారు. క్రమశిక్షణ, పట్టుదల, శ్రమించేతత్వం రామోజీరావు ఆభరణాలు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయం, ఆచరణీయం. రామోజీరావు స్నేహశీలి, అజాత శత్రువు. శనకు తానే పోటీ, ఆయనకు ఆయనే సాటి. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తిత్వం ఆయన సొంతమని, రామోజీరావు మనల్ని వీడారన్న వార్త బాధిస్తోందని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే కావ్యను సత్కరించిన రైస్ మిల్లుల అధినేతలు



**కావలి, జూన్ 8 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి)ని ఆయన నివాసంలో కావలి రైస్ మిల్లుల అధినేతలు కలిసి దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. పూలబొకెలు అందజేసి అభినందనలు తెలిపారు. కావలి నియోజకవర్గంలో అతిపెద్ద మెజార్టీ సాధించడం పట్ల ప్రశంసలు కురిపించారు.రైస్ మిల్లర్స్ అసోసియేషన్, డీలర్స్, ఆ ట్రేడింగ్‌కు చెందిన షాపు ఓనర్లు కావలి, బిట్రగుంట, బ్రాహ్మణక్రాకకు చెందిన ఓనర్లు పాల్గొని అభినందించారు. కావలి బృందావనం హౌసింగ్ కాలనీ ఉపాధ్యక్షులు, రైస్ మిల్ ఓనర్ రాజా రమణయ్య, నెల్లూరు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగయ్యనాయుడు, కర్నాటి రమేష్, పోతుగంటి మురళి, యాసిన్, గోపి శ్రీనివాసులు,తిరివీధి శీను, తుమ్మలపల్లి రాఘవయ్య, కిషోర్, కొండలు, శబరి తదితర 85 మంది కావ్యను కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అక్షరయోధుడు అస్తమయం



**ఉదయగిరి, జూన్8, ప్రభాతవార్త :** తెలుగు వెలుగు,తెలుగు జాతి ఆణిముత్యం,ఈనాడు గ్రూపు సంస్థల వ్యవస్థాపకులు, పూజ్యులు చెరుకూరి రామోజీరావు పరిమపదించడం బాధాకరమని టిడిపి మండల కమిటీ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావుకు దక్కుతుందన్నారు. ఎన్నో మరపురాని సినిమాలు నిర్మించి,రామోజీ ఫిలింసిటీ నిర్మించి,సినిమా ఇండస్ట్రీకి ఎంతో సేవచేశారు. జర్నలిజం, సాహిత్యం, విద్యలో ఆయన అందించిన సేవలకు గాను పద్మభూషన్,పద్మ విభూషణ్ అందుకున్నారు. రామోజీరావు ఆత్మకుశాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, మండల టిడిపి నాయకత్వంలో ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఉదయగిరిలోని టిడిపి కార్యాలయంలో మండల నాయకులు పద్మవిభూషణ్ స్వర్గీయశ్రీ చెరుకూరి రామోజీరావు గారికి శనివారం సంతాపం తెలియజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చింతబోయిన బయన్నయాదవ్,ఓబుల్‌రెడ్డి,బొజ్జ నరసింహులు,గడ్డం శ్రీనివాసులు, సందానీ, మాభాష, పెద్దవెంకటయ్య, వెంకటేశ్వర్లు, రామయ్య, సుబ్బయ్య, నాగయ్య, సజిల్, హరీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కాంతారావు, బ్రహ్మరెడ్డి, బాలకృష్ణ, ఈశ్వర్, రామ్మోహన్,శివకృష్ణ,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొంగూరు కోటంరెడ్డి సోదరులతో భేటీ



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు నగర నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఘన విజయం సాధించిన నారాయణ విద్యా సంస్థల అధినేత పొంగూరు నారాయణ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులతో శనివారం నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుత రాజకీయాలకు సంబంధించి పలు అంశాలను చర్చించారు. అనంతరం నారాయణని కోటంరెడ్డి సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాజా నాయుడు, సాబీర్ ఖాన్, చెక్క సాయి సునీల్, అరవ శీను, సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు మురారి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పురంధేశ్వరిని కలిసిన యశ్వంత్ సింగ్



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం :** ఢిల్లిలో ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, టిడిపి జనసేన బిజేపి కూటమిల రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని శనివారం ఢిల్లీలోని ఆమె కార్యాలయంలో, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు నెల్లూరు జిల్లాలోని రాజకీయాలపై కొద్ది సేపు చర్చించుకున్నట్లు సమాచారం.

## స్కానింగ్ సెంటర్లలలో తనిఖీలు



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం :** నగరంలోని ఇమేజ్ స్కాన్స్, దయాగ్నస్టిక్స్ సెంటర్, నెల్లూరు వాస్కులర్ సెంటర్, ఇందిరా స్కానింగ్ కేంద్రాలను శనివారం డిఎంహెచ్ఓ డెమో శ్రీనివాసరావు డిప్యూటీ డెమో కె. కనకరత్నంలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిసిపి ఎన్డిటి చట్టం ప్రకారం నియమ నిబంధనలకు లోబడి స్కానింగ్ కేంద్రాలను నిర్వహించుకోవాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్య నేరమని అట్లు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమాజ శ్రేయస్సుకు ఆడపిల్లల ఆవశ్యకత అవగాహన కలిగి సమాన లింగ నిష్పత్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్కానింగ్ కేంద్రాలలో నిర్వహిస్తున్న రికార్డులను రిజిస్టర్లను నిశితంగా వారు పరిశీలించారు. అనంతరం నిర్వాహకులకు పలు సూచన ఇచ్చారు. ఫామ్ ఎఫ్‌లను ప్రతి నెలా అప్లోడ్ చేసుకోవాలని ఆలస్యం చేస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## అమ్మవారిని దర్శించుకున్న సోమిరెడ్డి



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం :** సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి జనసేన బిజేపి ఓటమిల అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం విజయవాడలోని ఇంద్రకీలాద్రి పై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆలయ మర్యాదల ప్రకారం ఆశీర్వచనాలను అందజేసి తీర్థప్రసాదాలను అందజేసారు. శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆమెను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వేడుకున్నారు.

## ప్రజల అభ్యున్నతే నా ధ్యేయం



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం :** సార్వత్రిక ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందించిన నాకు వారి అభ్యున్నతే ధ్యేయంగా ప్రతిక్షణం పనిచేసి వారి రుణం తీర్చుకుంటానని నగర నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పొంగూరు నారాయణ తెలియజేశారు. శనివారం గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో ఆయన నగర నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం అస్తవ్యస్తంగా మారిన అభివృద్ధిని రానున్న కాలంలో ఓ కార్యాచరణ ప్రకారం గాడిలో పెట్టేందుకు సమాలోచనాలు నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజా నాయుడు, జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేతరెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధుతో పాటు నగర నియోజకవర్గ పరిధిలోని అన్నీ డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామోజీరావు మరణం బాధాకరం

**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం :** రామోజీరావుతో నాకు దశాబ్ధాల అనుబంధం ఉంది. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఉద్యమం విజయవంతం కావడాన్ని బాధ్యతగా భావించారు. ఎన్టీఆర్ సభ పెట్టి సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఇవ్వడం, ఆ వెంటనే అప్పటి సిఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డి సారాను నిషేధించడం. ఈ విషయాల్లో ఈనాడు, రామోజీరావు పాత్ర కీలకం కరువులు, వరదలు, సునామీ తదితర ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో ఈనాడు సంస్థల తరపున ఆయన చేసిన సేవా కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయి. పత్రికారంగంలో మకుటంలేని మహారాజుగా రామోజీరావు గుర్తింపు పొందారు. ఈనాడు పఠనంతోనే లక్షలాది తెలుగు కుటుంబాల దినచర్య ప్రారంభమయ్యేలా పత్రికను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈనాడు, ఈటీవీలో తెలుగు భాష పరిరక్షణకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ రోజు రామ్మోజీరావు మరణం తెలుగు ప్రజలందరికీ తీరనిలోటు. రాష్ట్రం ఓ పెద్ద దిక్కును కోల్పోయింది. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్ధిస్తున్నారు.

## టిడిపి విజయంతో పంగిలి నుండి పెంచలకోనకు పాదయాత్ర

**పంగిలి(రాపూరు), జూన్8ప్రభాతవార్త :** రాష్టంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడంతో రాపూరు మండలం పంగిలిగ్రామ సర్పంచ్ కూకాటీ లక్ష్మీదేవమ్మ భర్త కూకాటీ పెంచలయ్య ఆధ్వర్యంలో పలువురు శనివారం ఉదయం పంగలి నుండి పెంచలకోనకు శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి మాలాధారణ చేసి కాలినడకన కోనకు చేరుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు కూకాటి పెంచలయ్య మాట్లాడుతూ ఎన్నికలలో వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మేల్యేగా కురుగోండ్ల రామకృష్ణ, ఆత్మకూరు ఎమ్మేల్యేగా ఆనం రామనారాయణ రెడ్డి, తోపాటు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలవాలని పెంచలస్వామికి మొక్కుకున్నట్లు తెలిపారు. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి వెంకటగిరి, ఆత్మకూరు ఎమ్మేల్యేలుగా కురుగోండ్ల రామకృష్ణ, ఆనం రామనారాయణ రెడ్డిలు, విజయం సాధించడంతో పాటు, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు భద్యతలు స్వీకరిస్తుండటంతో తాము మెక్కు తీర్చుకునేందుకు పాదయాత్రగా పెంచలకోనకు చేరుకోని కోనలో తలనీలాలు సమర్పించి, స్వామికి మొక్కులు చెల్లించుకున్నట్లు వారు తెలిపారు.

## వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ బోర్డు డైరెక్టర్‌గా బిందు మీనన్




**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం :** వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ బోర్డు డైరెక్టర్‌గా అపోలో ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ బిందు మీనన్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం నగరంలోని చిల్డ్రన్స్ పరీక్ష సమీపంలో ఉన్న అపోలో హాస్పిటల్‌లో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. దాంతో పాటు అదనంగా 2024 పాలట్టుక్కి అడ్వకసీ లీడర్‌షిప్ ఫోరమ్‌లో సలహాదా రురాలుగా నియమితుల య్యానని ఆమె అన్నారు. ఫోరమ్ నిర్వాహకులు నన్ను స్వాగతిం చడంలో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఆమె కొత్త అడ్వకేట్ క్లాస్‌తో తమ అడ్వకేసీ అనుభవాలను పంచుకోవడానికి, సలహాదారిగా డాక్టర్ మీనన్ అధునాతన నాయకత్వ అభివృద్ధి శిక్షణలో పాల్గొనాలని అడ్వకేసీ ప్రయత్నాలలో తమ సహచరులను కోచ్ చేయడానికి, ప్రేరేపించడానికి వ్యూహాలను సంపాదించాలని అడిగారని ఆమె పేర్కొన్నారు. ఈ శిక్షణ సమయంలో 2024 అడ్వకేట్ క్లాసు రూపకల్పనను సమీక్షించి, ఆమెకు ఆన్‌సైట్ డ్యూటీలు నిర్వహించడానికి సన్నద్ధమవుతారు. ఈ సందర్భంగా శనివారం నెల్లూరులోని అపోలో స్పెషలిటీ ఆసుపత్రిలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆసుపత్రి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, ఆసుపత్రి యూనిట్ హెడ్ బాలరాజులు పాల్గొని ఆమెను అభినందించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు



**వెంకటాచలం జూన్ 8 ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ ముగియడంతో గ్రామాల్లో శాంతి భద్రత దృష్ట్యా విఘాతం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవుని డిఎస్పీ వీరాంజనేయరెడ్డి తెలిపారు. శనివారం వెంకటాచలం కేంద్రములో పొదలకూరు సిఐ, వెంకటాచలం ఎస్ఐ నేతృత్వంలో బిఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. వెంకటాచలం పోలీసు స్టేషన్ నుంచి సర్వేపల్లి రోడ్డు, కూడలిలో ఫ్లాగ్ మార్చ్ చేశారు. డిఎస్పీ మాట్లడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ప్రజలు నివశించాలని దాడులకు వివాదాలకు పాల్పిడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ఎవ్వరైన ఇబ్బందులకు గురిచేస్తే స్ధానిక పోలీసులకు సమాచరం తెలపాలన్నారు.

## బిజెపినేత కాలం బుజ్జిరెడ్డి అంత్యక్రియలలో బిజెపి నేతలు



**సంగం జూన్ 8 ప్రభాతవార్త :** బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి కాలం బుజ్జిరెడ్డి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందిన విషయం విదితమే. శనివారం సంగం గ్రామంలో బిజెపి లాంచనాలతో నాయకులు అంత్యక్రియలు నిర్వహించారు. బుజ్జిరెడ్డి పార్ధివదేహానికి బిజెపి జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. బిజెపి జిల్లా అద్యక్షులు వంశీదర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయులురెడ్డి ,సురేంద్రరెడ్డి, కాకు విజయలక్ష్మీ, జిల్లా వ్యాప్తంగా, సంగం మండలం నాయకులు పలువురు ఆయన అంత్యక్రియలలో పాల్గోని కనీటితో తుది వీడ్కోలు పలికారు.

## బీద రవిచంద్రను కలిసిన శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శనివారం నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నివాసంలో రవిచంద్రని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందించి సన్మానించారు. అనంతరం బీద రవిచంద్ర ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కొండూరుపాల్ శెట్టి ఉన్నారు.

## వేమిరెడ్డిని కలిసిన ఇనగనూరి



**వింజమూరు, జూన్8, ప్రభాతవార్త :** ఎన్‌డిఎ కూటమి నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని వింజమూరు ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవకుడిగా పేరొందిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డిలు ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీచేసి ఎమ్మెల్యేగా, ఎంపిగా అఖండ విజయం సాధించడంతోపాటు జిల్లాలోని 10 ఎంపి స్థానాలను కైవసం చేసుకోవడంలో వేమిరెడ్డి దంపతులు పాత్ర అమోఘమన్నారు. వేమిరెడ్డి సారధ్యంలో నెల్లూరుజిల్లా అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు.

## బీద రవిచంద్రను ఘనంగా సత్కరించిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, జూన్ 8 ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్‌లో నివసిస్తున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నివాసానికి శనివారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వెళ్లారు. బీద రవిచంద్రను దుశ్శాలువతో సత్కరించి ఎమ్మెల్యే కావ్య పూలబొకె అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. మర్యాదపూర్వకంగా కలిసి బీదతో ముచ్చటించారు.

## ఎలక్ట్రికల్ షాపులో చోరి

మండలకేంద్రమైన కలిగిరిలో పట్టపగలే దొంగలు రూ 50 వేల నగదు దోచుకున్నారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కలిగిరిలోని కొండాపురం రోడ్డులో గల మణి ఎలక్ట్రికల్ షాపులు శనివారం మధ్యహ్నం ఇద్దరు వ్యక్తులు కరెంటు బల్బుల కోసం వచ్చి అక్కడ ఉన్న మహిళను బురిడి కొట్టించి కౌంటర్‌లోఉన్న 50 వేల రూపాయాలు నగదు అపహరించుకొని పోయారు. విషయం తెలుసుకున్న మహిళ భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పట్టపగలే ఇలా దొంగతానికి పాలుపడడం పట్ల పలువురు ఆశ్చర్యానికి గురైయ్యారు.

## శ్రీధర్ రెడ్డిని కలిసిన నాగమల్లేశ్వర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసన సభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో శనివారం నగరంలోని రూరల్ శాసన సభ్యుడు కార్యాలయంలో, ఎక్సైజ్ ఈఎస్ నాగమల్లేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా శ్రీధర్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందచేసి సన్మానించారు.

## అక్షర యోధుడు ఇకలేరు



**ముత్తుకూరు, జూన్8, ప్రభాతవార్త :** ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అస్తమయంపై దిగ్భ్రాంతికి గురై మండల టిడిపి కార్యాలయంలో నాయకులు మల్లికార్జునయాదవ్, మునిరెడ్డి అక్షరయోధుడు ఇకలేరనే వార్త తెలియడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసిఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి, అసమాన్య విజయాలను సాధించిన శ్రీ రామోజీరావు లేరని విషయం తమన తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తిరిగి మళ్ళీ కోలుకుంటారని తామంతా భావించామని, ఇలాంటి వార్త వినాల్సి వస్తుందనుకోలేదన్నారు. మీడియా రంగం రామోజీరావుకు ఒక ప్రత్యేక శకమన్నారు. ఎన్నో సమస్యలను అధిగమించి ఎక్కడా తలదించకుండా విలువలతో కూడిన సమస్యలను నడిపి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. అలాగే వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర శ్రీనివాసులు, అక్కయ్యగారి ఏడుకొండలు, శ్రీనివాసులు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర జీవుల రక్షణకు కృషి చేయాలి



**ముత్తుకూరు, జూన్8, ప్రభాతవార్త :** సముద్ర జీవుల రక్షణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఓఓ రాజన్‌బాబు వెల్లడించారు. శనివారం ఆదాని కృష్ణపట్నం పోర్టులో ప్రపంచ మహా సముద్రాల దినోత్సవం సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టు మెరైన్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన బీచ్ క్లీనింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర జలాలను కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగా బీచ్ క్లీనింగ్ చేపట్టారు. సముద్ర జలాలు శుభ్రంగా ఉన్నప్పుడే అందులోని జీవరాశుల మనగడ ఉంటుందని దీంతో జీవరాశుల మనగడ ఉంటుందని దీంతో పర్యావరణం బాగుండడంతోపాటు మహాసముద్రులు విలువ భావితరాలకు తెలుస్తుందన్నారు. 2008 జూన్ 8న ఐక్యరాజ్యసమితి ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం అధికారికంగా గుర్తించిందన్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ రజిత గార్గ్ మహాసముద్రాలు విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ సాహు, గణేష్‌శర్మ, వెంకటేష్ భాస్కరన్, ముత్యం జయరామ్, జునీద్, వివిధ విభాగాల హెచ్వోడీలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ రావు మృతి బాధాకరం

**ముత్తుకూరు, జూన్8, ప్రభాతవార్త :** రామోజీ గ్రూపుల అధినేత రామోజీరావు మృతి బాధాకరమని తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్ సభ్యులు బొనిగి సీనయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు అస్తమయం దేశానికి తీరని లోటు అన్నారు. సినీ పరిశ్రమలో ఎన్నో మైలు రాళ్లు అధిగమించి టీవీ రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న మహనీయుడు అని, ఆతన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధిస్తున్నారు. ఈటీవీలో ప్రసారమైన పలు సీరియల్స్‌కునేను ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేసే సమయంలో రామోజీరావుగారితో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. చిన్నా, పెద్దా అనే తాడా లేకుండా అందరితో అప్యాయంగా ఉండే రామోజీరావు ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని తెలిపారు. సినీ, మీడియా రంగంలో నూతన వరవడిని సృష్టించిన మహామనిషి రామోజీరావు అని ఆయన ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్ధిస్తూ కుటుంబసభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలిపారు.

## వేమిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అంకినపల్లి



**వింజమూరు, జూన్8, ప్రభాతవార్త :** నెల్లూరుటిడిపి పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి , గుండె మడకల ఉపసర్పంచ్ చీమల విజయ భా స్కర్‌రెడ్డి, టిడిపి నాయకులు ఏలూరు రమేష్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో తిరుగులేని మెజార్టీ సాధించి 10కి 10 స్థానాలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. వేమిరెడ్డికి కేంద్ర మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలన్నారు.

## కాకర్లకు అభినందనలు



**వింజమూరు, జూన్8, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్‌ను శనివారం గుండెమడకల ఉపసర్పంచ్ చీమల విజయభాస్కర్‌రెడ్డి, ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి, టిడిపి నాయకులు ఏలూరు రమేష్‌లు ఇతర నాయకులతో కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఒక సేవకుడిగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఉదయగిరి లో తిరుగులేని మెజార్టీ సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు సాధించడం కాకర్లకే సాధ్యమని కొనియాడారు.

## ధర్మవరంని సన్మానించిన పొంగూరు



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం :** జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజేపి కూటమిల నగర ఎమ్మెల్యేగా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో నా గెలుపుకి కృషి చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు, మాజీ నగర్ అధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, నగరంలోని 47వ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ ధర్మవరం గణేష్ కుమార్‌లను నగర నియోజకవర్గ శాసనసభ్యుడు పొంగూరు నారాయణ, నగరంలోని గుప్తా పార్క్ సమీపంలో ఉన్న ధర్మవరపు సుబ్బారావు నివాసానికి చేరుకుని ఆయనకి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పొంగూరు నారాయణ మాట్లాడఉతూ నగరంలో నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి ఈ డివిజన్‌లో టిడిపికి అత్యధిక మెజారిటీ తీసుకొచ్చిన ఘనత ధర్మవరం సుబ్బారావు, ధర్మవరం గణేష్ కుమార్‌లదేనన్నారు. తాను వారిని ఎన్నటికీ మర్చిపోనని ఎల్లవేళలా వారికి అందుబాటులో వుంటానని నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పోలబోయిన రూప్ కుమార్ యాదవ్ ఉన్నారు.

## రవిచంద్రని కలిసిన పలువురు అధికారులు



**నెల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రని శనివారం నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న రవిచంద్ర నివాసంలో పలువురు అధికారులు, పలువురు ప్రముఖుల భేటీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడంతో రవిచంద్రకు పలువురు శాలువాలు కప్పి పూల బొక్కేని అందజేసి అభినందనలు తెలియజేసారు.